క్లుప్తంగా

రుణాలు సకాలంలో చెల్లించాలి

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఆ సంఘం చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు ఆర్యవైశ్య సంఘం భవనంలో నాగార్జున రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వరలక్ష్మి, డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, బండ పద్మ, బుషిపాక సుజాత, జిట్ట లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకన్న, ఆనందమ్మ, దబ్బెటి విజయ, కె.సోంమల్లు పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్'ఇళ్లు ఇవ్వాలి

తుర్కపల్లి: అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేశ్, సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నర్సింహులు, క్రిష్ణ, పాండు, బర్ల లచ్చయ్య, ఆకుల భాస్కర్, భాను, వేణు, గోపాల్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

చౌటుప్పల్ : 24గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం మోహన్‌రెడ్డి, పాటి మల్లారెడ్డి, పద్మారెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, శంరయ్య, ఐలయ్య, జంగయ్య, స్వామి ఉన్నారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరసన

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పెంచిన వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, బాగుల వసంత, ముంతాజ్ బేగం, జిన్న కష్ణ, నిర్మల, సంధ్య, లక్ష్మీ, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కష్ణవేణి, లలిత పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజమ్మ, సరస్వతీ, కవిత, శివమ్మ, సాలమ్మ, వెంకటమ్మ, లక్ష్మీభాయి, భాగ్యమ్మ, భాగ్య, బొందమ్మ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

బీబీనగర్: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు, మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు శ్రద్ధ వహించి ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా కొనసాగేలా చూడాలన్నారు. ఎయిమ్స్‌లో లంచాలు తీసుకొని ఉద్యోగాలు ఇస్తున్నారని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని సభలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడి పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు దుర్గం స్వప్న ఎంపిక

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దేశ్‌ముఖి సర్పంచ్ దుర్గం స్వప్ననరేశ్ బహుజన సాహిత్య అకాడమీ ప్రదానం చేసే జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఎంపిక పత్రాన్ని ఆమెకు అందజేశారు. అనంతరం సర్పంచ్ స్వప్న నరేశ్ మాట్లాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మైలారం జంగయ్యకు..

బొమ్మలరామారం : బహుజన సాహిత్య అకాడమీ అందజేసే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధకృష్ణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్, విజయ్ కుమార్‌లు అవార్డును అందజేశారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

బీబీనగర్: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం రైలు ఢీకొని సుమారు 40 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందినట్లు జీఆర్పీ ఇన్‌చార్జి కృష్ణారావు తెలిపారు. సదరు వ్యక్తి రైల్వే ట్రాక్ దాటుతుండగా ఖాజీపేట వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఆయన పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి

ఆలేరురూరల్ : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, కటకం రాజు, జెట్ట సిద్దులు, పగడాల శ్రీనివాస్, కళ్లెం రాజు, కె.మురళి, నంద గణేష్, పత్తిరాములు, నరసింహారెడ్డి, కిషన్, నర్సింహులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, నాయకులు బొట్టు అబ్బయ్య, నాతి భిక్షపతి, బండారి సత్యనారాయణ, మజ్జిగ నరేష్, పరకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్,, గోనే క్రిష్ణ, పాండు, బర్ల లచ్చయ్య, ఆకుల భాస్కర్, భాను, వేణు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, ఎగ్గిడి వెంకటయ్య, గడ్డం రమేష్, సీస మల్లేష్, మల్ల అశోక్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యనారాయణ, గంజి బస్వలింగం, పల్లెకాడి బస్వయ్య, ఎర్ర లక్ష్మణ్‌గౌడ్, రచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

వలిగొండ : మండలకేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, మైసోల్ల మత్యగిరి,మారోజు అనిల్ కుమార్, బుంగమట్ల మహేష్, ఎర్రబోలు జంగయ్య, మైసోల్ల రామనర్సు, మైసోల్ల రమేష్, పాతకోట నరేష్, మైసోల్ల హరీష్,గోద శ్రీనివాస్, దంతూరి సుదర్శన్, బందారపు చిన్న లింగస్వామి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌తో రేపు ఫోన్ ఇన్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సమస్యపై బుధవారం 'సాక్షి' ఫోన్ ఇన్ నిర్వహించనుంది. మురుగు కాల్వల నిర్మాణం, ఓపెన్ డ్రెయిన్‌లు, చెత్త పేరుకుపోవడం, ఓపెన్ ప్లాట్లలో మురుగునీరు నిల్వ ఉండడం తదితర సమస్యలపై మున్సిపాలిటీ ప్రజలు కమిషనర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. మీ ప్రశ్నలకు కమిషనర్ సమాధానం ఇస్తారు.

తేది. 27-09-2023, (బుధవారం)

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

డయల్ చేయాల్సిన నంబర్ : 88868 83666



సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటకు చెందిన మాజీ సర్పంచ్ బుడిగె గౌతమి నర్సింగ్‌రావు, బీజేపీ యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బుడిగె నరేష్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు బేతాల లక్ష్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు శాగర్ల యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోల కిష్టయ్యగౌడ్, కొండలమ్మ యూత్ అధ్యక్షులు పానబోయిన నరేష్, ట్రాక్టర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు గజం మధు, రాజాపేట మండలం కుర్రారానికి చెందిన పాలసంఘం చైర్మన్ రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంపల మణెమ్మ, ఎర్రగుంట రాజమౌళిలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, నాగిర్తి రాజిరెడ్డి, ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీలు గోపాల్‌గౌడ్, తోటకూరి అనురాధ, సర్పంచ్‌లు వంటేరు సువర్ణ, మమత, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బాబురావుగౌడ్, కసావు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వంటేరు సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ వాకిటి అమృత కిష్టయ్య, భాస్కర్‌గౌడ్, పల్లె సంతోష్‌గౌడ్, బసవయ్య పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట: వృతి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వయం ఉపాధి దిశగా యువత, గ్రామీణ ప్రాంత మహిళలు ముందుకు సాగాలన్నారు. వివిధ రకాల వృత్తుల్లో నైపుణ్యాలను పెంచుకోవడంతో ఉపాధిని పొందడానికి ఈ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారందరు ఒక సంఘంగా ఏర్పడి పొదుపు చేసుకుంటూ బ్యాంక్‌ల నుంచి రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనుంజనేయులు, జెడ్పీటీసీ అనురాధ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, ఇన్‌చార్జ్ మురళి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఖైసర్ బేగం, రేణుక, సైదులు, శ్రీనివాస్ ఉన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న విప్ సునీతామహేందర్ రెడ్డి

రామన్నపేట అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : రామన్నపేట అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ నెల 29న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాక సందర్భంగా నిర్వహించే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. మంత్రి రాక సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.వీరన్న, ప్రిన్సిపాల్ బి.సంజీవ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పాడిచేడి కిషన్, సాయి, జాడ సంతోష్, బందెల రాములు, రామిని రమేష్, ఆమేర్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, బొక్క పురుషోత్తంరెడ్డి, నాజర్, లవనం రాము పాల్గొన్నారు.



ఆస్పత్రి భవనాల నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్ పోరాటం వల్లే మహిళా బిల్లు



మాట్లాడుతున్న చిరుదప్పు సువర్ణారెడ్డి

భువనగిరి టౌన్: సోనియాగాంధీ నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లుపై ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు చిరుదుప్ప సువర్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆమె భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ వెంటనే పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలిపాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్యతో దేశంలోని యువత కొట్టుమిట్టాడుతోందన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థికి జాతీయ స్థాయి ర్యాంకు



అవార్డు అందుకుంటున్న విద్యార్థి అభయ్

భువనగిరి : 2023 మార్చి 19న నిర్వహించిన జాతీయ స్థాయి ఒలంపియాడ్ పోటీల్లో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతివ విద్యార్థి అభయ్ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. రిత్వికారెడ్డి, విజయ, వర్షికలు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించారు. సోమవారం హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలోని అవధాన సరస్వతి పీఠంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు అవార్డులను ప్రధానం చేశారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రఘు అఖిల అభినందించారు.

అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి

అడ్డగూడూరు : అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని అడ్డగూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు వెళ్తున్న మహిళలను పోలీస్‌లు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో గూడెపు బాలకృష్ణ, శివయ్య, లక్ష్మయ్య, యాదమ్మ, యాదమ్మ, నర్సయ్య, రాములు, యాదగిరి వెంకన్న పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బీబీనగర్: ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్నంపట్లలో సోమవారం నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ వసుమతిజైపాల్‌రెడ్డి, ఎంపీఓ స్వాతి పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే స్కూల్ గేమ్స్



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న అమరేందర్

భువనగిరి : విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకే స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్–23 ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు స్కూల్ గేమ్స్ ఎంతో దోహదపడుతయాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎంఈఓలు నాగవర్ధన్‌రెడ్డి, రఘుమారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

భూదాన్‌పోచంపల్లి : ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని కేఎల్‌బీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు క్యారమ్, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కర్నాటి పాండు, రాపోలు జ్ఞానేశ్వర్ , భారత వాసుదేవ్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : బేడ బుడిగ జంగాలకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ బేడ బుడిగ జంగాల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ వీరాభాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రెవెల్లి యాదయ్య, అంజయ్య, పర్వతం రాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మోత్కూరు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం గృహలక్ష్మి పథకంలో మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం ఆవరణలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న గోదాం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ బిడ్డలకు కుటుంబ బాధ్యత ఉంటుందనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వారి పేరునే గృహ లక్ష్మి పథకం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు బొల్లెపల్లి వెంకటయ్య, బుషిపాక లక్ష్మి, జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కె.సోంమల్లు, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ కె.రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, కవిత, సుజాత పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గృహలక్ష్మి , దళిత బంధు పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. సోమవారం గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులు పథకాలు పచ్చి బోగస్ అన్నారు. అనంతరం అడ్డగూడూరులోని మానాయికుంట, నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారంలోని గురజాల గ్రామాల మధ్య మూసీపై నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ బాలెంల త్రివేణి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు కొప్పుల సోమిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, అఖోని , మేఘారెడ్డి, తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ చంద్రమౌళి సర్పంచ్ బోడ సుభద్ర వెంకటయ్య, మోత్కూరు మున్సిపాల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, డీఈ షాహినాథ్, ఎస్ఈ నర్సింహ, ఈఈ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

భువనగిరిరూరల్ : అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సీపీఎం ముస్త్యాలపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ మంజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కష్ణ, మాజీ మండల కమిటీ సభ్యులు వడ్డెబోయిన వెంకటేష్ , శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీ నర్సయ్య, పసునాది రామచందర్, నాగరాజు, పసనాది దేవయ్య, గంటపాక లక్ష్మయ్య, కుమారు, పెద్ద స్వామి, చిన్న ఉప్పలయ్య, బుచ్చమ్మ , లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

యాదగిరిగుట్ట: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణానికి ఆమెను పలువురు అంగన్‌వాడీ ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన ఫైల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్స్ విధుల్లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా తదితరులు పాల్గొన్నారు.

పనుల అడ్డగింత

భువనగిరిరూరల్ : బస్వాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితులు సోమవారం ప్రాజెక్ట్‌లో జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. నష్టపరిహారం చెల్లించే వరకు పనులు చేయవద్దని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలి

భువనగిరి టౌన్: విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని కోరుతూ సోమవారం భువనగిరిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యా సామర్థ్యాల ఉద్యమం జిల్లా కోకన్వీనర్ కొడారి వెంకటేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క రాంబాయి, వెల్లంకి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షురాలు కౌసల్య మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యదర్శి లక్ష్మమ్మ, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి ,కోశాధికారి తేజ, సహాయ కార్యదర్శి లక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హరేరామ నామ సంకీర్తన

తుర్కపల్లి: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం అఖండ హరేరామ నామా సంకీర్తనను నిర్వహించారు. కార్యక్రమంలో పాండురంగ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. అదే విధంగా గర్భిణులు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఐసీడీఎస్ సీడీపీఓ శైలజ పాల్గొన్నారు.

స్థల పరిశీలన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని 15వ వార్డులో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన ప్రతిపాదిత స్థలాన్ని సోమవారం పంచాయతీరాజ్ డీఈ బాలచందర్, మాజీ సర్పంచ్ ఎం.దయాకరాచారీలు సందర్శించారు. కార్యక్రమంలో రాజరత్నం, ముత్యాలు, యాదయ్య, అస్లాం, శ్రవణ్, లింగస్వామి, యాదయ్య, రామచంద్రం పాల్గొన్నారు.

నీట మునిగి రెండు ఎద్దులు మృతి

ఆలేరురూరల్: కుంటలో నీరు తాగుతున్న రెండు ఎద్దులు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాయి. ఈ ఘటన ఆలేరు మండలం కొలనుపాక గ్రామ పంచాయతీ పరిధిలోని రాజనగరంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు.. రాజనగరం గ్రామానికి చెందిన సంపత్ వెంకటేశ్వర్లు తన ఎద్దులను గ్రామ శివారులోకి మేతకు తోలుకెళ్లి వాటికి నీరు తాపడానికి సమీపంలో ఉన్న కుంట వద్దకు తీసుకెళ్లాడు. ఎద్దులు కుంటలో నీరు తాగుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాయి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

భువనగిరి: భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదివేందుకు ఆర్థిక స్థోమత లేక ఉన్నత విద్యకు దూరం కావాల్సి వస్తోందన్నారు.

పౌష్టికాహారం అందిస్తున్నాం

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేస్తున్నామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉర్మిళ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ బొమ్మాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్మద, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కొరుటూరి శ్రీనివాస్, ఒగ్గు వెంకటేష్, దడిగ చంద్రయ్య, బండ్లు సంపత్, నందం శ్రీశైలం, గజం చంద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వై నియోజక వర్గ సెక్రటరీ జనరల్‌గా మహేష్

ఆత్మకూరు(ఎం): బీఆర్‌ఎస్‌వై నియోజక వర్గ సెక్రటరీ జనరల్‌గా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల పరిధి చిన్నగూడెంకు చెందిన బెజ్జరబోయిన మహేష్‌ను నియమిస్తూ సోమవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తన నియామకం కోసం సహకరించిన నియోజక వర్గ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మోటకొండూర్: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఓర్సు ఉప్పలయ్య ఇంట్లో సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన ఉప్పలయ్య కుటుంబ సభ్యులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంట్లోని సామాను దగ్ధమైనట్లు బాధితులు వాపోయారు.

సమ్మె నోటీసులు అందజేత

మోటకొండూర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసులను జేపీసీ నాయకులు సోమవారం ఎంపీఓ కిషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, స్వామి, పరమేష్, భిక్షపతి, మైసయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్ : గణేష్ నిమజ్జన ఏర్పాట్లను తహసీల్దార్ హరికృష్ణ సోమవారం పరిశీలించారు. మండల పరిధిలోని దండుమల్కాపురం, పెద్దకొండూర్ గ్రామాల్లోని ఊరచెరువు ప్రాంతాలను ఆయన సందర్శించారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలి

రామన్నపేట : కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, కక్కిరేణి సర్పంచ్‌లు పిట్ట కృష్ణారెడ్డి, బందెల యాదయ్య కోరారు. సోమవారం కక్కిరేణి, ఇస్కిళ్ల గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ బూత్‌కమిటీ ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు కన్నెబోయిన బలరాం, ఆవుల నరేందర్, ఉపసర్పంచ్‌లు కాకులారపు యాదిరెడ్డి, ముప్పిడి దయాకర్ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల ప్రతాప్‌రెడ్డి, గుండు రమేష్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్‌తండా గ్రామ పంచాయతీలో మెడిసిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సర్పంచ్ రమావత్ మంజులమహేందర్‌నాయక్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో డాక్టర్లు మనీష్, సృష్టి, సుమన, నిఖిత, మార్కెటింగ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

భువనగిరిరూరల్ : మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో మారమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనుల కోసం సోమవారం టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ రూ.51వేల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈర్ల కష్ణ ముదిరాజ్, పాశం రామ్ రెడ్డి, నల్ల మాస వెంకటేష్, నల్లమోసనాదం గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మల్లారెడ్డి దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయం

వలిగొండ : విద్యాభివృద్ధికి ఎన్నారై డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సి. రమణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నారై డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఆమె ప్రారంభభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, రామానుజాచార్యులు, ప్రభాకర్ రెడ్డి, విక్రమ్, సోమశేఖర్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డిలు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, పీఈటీ రామానుజమ్మ, సిబ్బంది రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.